క్వాడ్ పెర్సాల సమావేశం

భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ విక్రమ్ మిస్రి, 03 సెప్టెంబర్, 2026న న్యూఢిల్లీలో క్వాడ్ పెర్సాల సమావేశానికి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సమావేశానికి ఆస్ట్రేలియా విదేశాంగ వ్యవహారాలు మరియు వాణిజ్య శాఖలోని వ్యూహాత్మక ప్రణాళిక, సమన్వయ విభాగం డిప్యూటీ సెక్రటరీ శ్రీమతి ఎల్లీ లాసన్; జపాన్ విదేశాంగ శాఖ సీనియర్ డిప్యూటీ మంత్రి శ్రీ హిరోయుకి నమాజు; అలాగే దక్షిణ మరియు మధ్య ఆసియా వ్యవహారాల ప్రత్యేక రాయబారి, భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ సెర్గియో గోర్ హాజరయ్యారు.

2. 26 మే, 2026 నెలలో న్యూఢిల్లీలో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం కొనసాగింపుగా ఈ క్వాడ్ పెర్సాల సమావేశం జరిగింది. మునుపటి సమావేశ ఫలితాలను ముందుకు తీసుకెళ్లడానికి, అలాగే తదుపరి క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి సన్నాహాలు చేయడానికి గాను దీనిని నిర్వహించారు.

3. ప్రస్తుతం కొనసాగుతున్న క్వాడ్ కార్యక్రమాల పురోగతిని పెర్సాలు సమీక్షించారు. స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో–పసిఫిక్ ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఉమ్మడి నిబద్ధతతో, ఆచరణాత్మక సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై వారు చర్చించారు.

4. చర్చల్లో క్వాడ్ సహకారానికి సంబంధించిన సముద్ర భద్రత మరియు సరిహద్దులకు అతీతమైన భద్రత; ఆర్థిక శ్రేయస్సు మరియు భద్రత; కీలకమైన మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు; అలాగే మానవతా సహాయం మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందన వంటి ప్రధాన అంశాలు చోటుచేసుకున్నాయి. పెర్సాలు ఇండో–పసిఫిక్ ప్రాంతంలోని పరిణామాలతో పాటు, విస్తృత ప్రాంతీయ మరియు ప్రపంచ పరిస్థితులపై కూడా తమ అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు.

5. నిర్దిష్టమైన, కార్యాచరణ ఆధారిత కార్యక్రమాలపై దృష్టి సారించడం యొక్క ప్రాముఖ్యతను క్వాడ్ షెర్పాలు పునరుద్ఘాటించారు. తదుపరి క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి సన్నాహకంగా సంప్రదింపులు కొనసాగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ

03 సెప్టెంబర్, 2026